بِسْمِ اللّٰہِ الرَّحْمٰنِ الرَّحِیْمِ نَحْمَدُہٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِهِ الْکَرِیْمِ وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

**Summary of Friday Sermon Huzur-e-Anwar 20.03.2015 (Telugu)**

**ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము మేరకు మసీహ్ మౌవూద్ ఆగమన చిహ్నములలో ఒక గొప్ప చిహ్నము. సూర్య, చంద్ర గ్రహణము. అల్లాహ్ కృపానుసారము పశ్చిమ, పడమరలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సత్యమునకు సంభవించనది. కనుక గ్రహణ చిహ్నముతో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, జమాఅత్‌నకు ప్రత్యేక సంబంధము గలదు.**

*హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 20.03.2015 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

నేడు ఇక్కడ సూర్య గ్రహణము సంభవించినది. ఈ సందర్భమున ప్రత్యేకముగా దుఆలు, ఇస్తిగ్ఫార్, దాన, ధర్మములు, నమాజ్ చేయాలని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. ఎక్కడెక్కడ గ్రహణము సంభవించునని సమాచారము వచ్చినదో అక్కడక్కడ గ్రహణ నమాజ్ చేయాలని ఆదేశించనైనది. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పద్ధతి ప్రకారము మేము కూడ ఇక్కడ గ్రహణ నమాజ్ చదివినాము. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము మేరకు మసీహ్ మౌవూద్ ఆగమన చిహ్నములలో ఒక గొప్ప చిహ్నము. సూర్య, చంద్ర గ్రహణము. అల్లాహ్ కృపానుసారము పశ్చిమ, పడమరలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సత్యమునకు సంభవించినది. కనుక గ్రహణ చిహ్నముతో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, జమాఅత్‌నకు ప్రత్యేక సంబంధము గలదు. నేటి గ్రహణమును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణ చిహ్నముగా పేర్కొనలేము. కాని సంభవించే గ్రహణములు అల్లాహ్ చిహ్నములలో ఒక చిహ్నము. ఈ గ్రహణము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అవతరణ చిహ్నముగా సంభవించిన గ్రహణము వైపు మన దృష్టిని తప్పక మరల్చును. నేడు శుక్రవారము. శుక్రవారమునకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో ప్రత్యేక సంబంధము గలదు. మరల ఇది మార్చి నెల. ఇదే నెలలో మూడు రోజుల తర్వాత 23 మార్చి అనగా మసీహ్ మౌవూద్ దినోత్సవము వచ్చును. ప్రకటన కూడ చేసిరి. అనగా ఈ నెల, ఈ రోజు, ఈ గ్రహణము వివిధ రూపములలో జమాఅత్ చరిత్రను గుర్తు చేయును. కనుక గ్రహణ నమాజ్ గురించి వివిధ సూచనలు తీసుకున్నప్పుడు జుమా ఖుత్బాలో కూడ గ్రహణము గురించి ప్రస్తావించాలని భావించితిని. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సూర్య, చంద్ర గ్రహణము భవిష్యవాణి వాస్తవానికి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణీ. దీని గురించి వారి (అ) పలు పంక్తులను కూడ ప్రవేశపెట్టాలని ఊహించినాను. లేదా ఒక్కటి ప్రవేశపెట్టెదను. ఈ గ్రహణమును చూచి జమాఅత్‌లో చేరి, తమ విశ్వాసమును మెరుగుపరుచుకున్న అనుచరుల పలు సంఘటనలను కూడ వినిపింతును. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి

వసల్లం ఈ గ్రహణములకు చాలా ప్రాముఖ్యత ఇచ్చిరి. అందుకే వారి జీవితములో ఒక్క సారి గ్రహణము సంభవించినను అనేక విషయములను ప్రస్తావించిరి. ఒక హదీసు తెలిపెదను.

హజ్రత్ అస్మా రజియల్లాహు అన్హా ఇట్లు ఉల్లేఖించిరి. సూర్య గ్రహణము సంభవించినప్పుడు నేను హజ్రత్ ఆయిషా (రజి) వద్దకు రాగా ఆమెను నమాజ్ చదువుచున్నట్లు నేను చూచినాను. ప్రజలకు ఏమైనది ? ఇప్పుడు నిలబడి నమాజ్ చదువుచున్నారని నేనన్నాను. హజ్రత్ ఆయిషా (రజి) ఆకాశము వైపు సంజ్ఞ చేసి సుబ్హానల్లాహ్ అనిరి. ఏదైనా సంకేతము గలదా ? అని నేను ప్రశ్నించినాను. వారు తల వూపి అవునని అనిరి. ఇంకా వారిట్లనిరి. ఇది అల్లాహ్ చిహ్నములలో ఒక చిహ్నము. ఒకరి జీవితము, మరణముతో దీనికి ఎలాంటి సంబంధము లేదు. ఇందులో దుఆ చేయవలెను, పశ్చత్తాపపడవలెను.

ఇప్పుడు సూర్య, చంద్ర గ్రహణము గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక పంక్తిని ప్రవేశపెట్టెదను. చిహ్నము తర్వాత చిహ్నము పూర్తి అవుచున్నను మౌల్వీలు సత్యమును స్వీకరించే వైపు దృష్టి సారించనందుకు నాకు ఆశ్చర్యము కలుగుతుంది. ప్రతి మైదానములో అల్లాహ్ వారికి ఓటమి కలిగించుచున్నాడని కూడ వారు చూడడం లేదు. ఏదేని ఒక దైవ బలపరచు సంకేతము వారి పక్షమున కూడ పూర్తి కావాలని వారు ఆశపడచున్నారు. కాని బలపరచు సంకేతము బదులు దిన దినము వారి అవమానము, అసఫలము అగుట నిరూపితమగుచున్నది. అనగా వారి దురదృష్టము, అసఫలము ఋజువగుచున్నది. భవిష్యవాణి పూర్తి భావములో ఒక మహ్దీ ప్రకటితుని కాలములో పూర్తి అగుట, ఈ పదములను తెలిపిన వారు సత్యులని నమ్మకము కలుగుతుంది. ఆకాశము కూడ వారికి విరుద్ధముగా మారినది, భూమి ప్రస్తుత పరిస్థితి కూడ వారికి వ్యతిరేకముగా మారినను వారు గుణపాఠం పొందడం లేదు. ఇది ఎంత అవమానము. ఒక వైపు ఆకాశము వారికి వ్యతిరేకంగా సాక్ష్యమిచ్చుచున్నది, మరో వైపు శిలువ విజయము వలన భూమి కూడ సాక్ష్యమిచ్చుచున్నది. ఒక చోట వారిట్లనిరి. మా కొరకు సూర్య, చంద్ర గ్రహణ సంకేతము పూర్తి అయినది. వందలాది మంది దానిని తిలకించి మా జమాఅత్‌లో ప్రవేశించినారు. ఈ గ్రహణము వలన మాకు సంతోషము కలుగగా మా వ్యతిరేకులకు అవమానము కలిగినది. మేము మహ్దీగా ప్రకటించిన తర్వాత సూర్య, చంద్ర గ్రహణము సంభవించి, అరబ్ దేశములలో దాని నామ రూపాలు బహిర్గతము కాకూడదని వారు ఆశించిరని ప్రమాణము చేసి చెప్పగలరా? వారి కోరికకు విరుద్ధముగా ప్రత్యక్షమైనందుకు నిస్సందేహముగా వారి హృదయములు బాధపడుచుండును కాబోలు. వీటిలో తమ అవమానమును చూడవచ్చును.

ఇప్పుడు నేను పలు అనుచరుల సంఘటనలను ప్రస్తావింతును. హజ్రత్ గులాం ముహమ్మద్ రజియల్లాహు తఆలా అన్హు ఇట్లు తెలిపిరి. మా గ్రామములో బద్రుద్దీన్ నామము గల ఒక మౌల్వీ గారుండేవారు. నేను మౌల్వీ బద్రుద్దీన్ గారి గృహము ముందట నిలిచియుండగా పగలు సూర్య గ్రహణము సంభవించెను. సుబ్‌హానల్లాహ్ మహ్దీ గారి లక్షణములు ప్రత్యక్షమైనవి, వారి ఆగమన సమయము వచ్చినదని మౌల్వీ గారనిరి. అనంతరం కొద్ది కాలము తర్వాత మౌల్వీ గారు అహ్మదీ అయిరి. మౌల్వీ గారు చాలా విధేయత, సత్యస్వభావికులై యుండిరి. వారు ఒక సంవత్సరం కష్టపడి తమ తల్లిదండ్రులు, భార్యను అహ్మదియ్య జమాఅత్‌లో చేర్పించిరి.

హాఫిజ్ ముహమ్మద్ హయాత్ ఆఫ్ లాలియాఁ గారు తమ ఒక వ్యాసము “లాలియాఁలో అహ్మదియ్యత్” లో ఇట్లు వ్రాసిరి. క్రీ.శ. 1894లో సూర్య, చంద్ర గ్రహణ సంకేతము పూర్తి అయినందున ఇమామ్ మహ్దీ అవతరించినారు, ప్రళయ దినము సమీపించుచున్నదనే ఆసక్తి ప్రజలలో అధికమైనది. ఇప్పుడు ప్రళయ దిన

సమయము సమీపించినదని ప్రజల హృదయాలలో ఆందోళన మొదలైనట్లు కథనము ద్వారా తెలియును. ఆ కాలములో ఈ సంకేతముల ప్రస్తావన అధికముగా జరుగుచుండెను. హాఫిజ్ ముహమ్మద్ లఖూఖె గారు తమ పుస్తకము 'అహ్వాలుల్ ఆఖిరహ్' లోని పంజాబీ పద్యములో ఇమామ్ మహ్దీ అవతరణ సంకేతములను ప్రస్తావించిరి. ఇటులనే లాలియాఁలోని ఒక పీఠాధిపతి, సూఫి కవి మియాఁ ముహమ్మద్ సిద్దీఖ్ లాలి గారు కూడ తమ పద్యములో ఇవే సంకేతములను ప్రస్తావించి యుంటిరి.

ఈ సంకేతముల గురించి ఇంటింటా ప్రచారము జరుగుచుండెను. ఈ పరిస్థితులలో మౌలానా తాజ్ మహ్మూద్ గారు, ఇతర పలు సజ్జనులు ఉమ్మడి సలహాతో ఒక బృందమును ఏర్పరచుకొని మహ్దీ అలైహిస్సలాంను దర్శించి, వాగ్దత్త మహ్దీ గురించి వివిధ కథనములలో ప్రస్తావించబడిన మొత్తం సంకేతములను శ్రద్ధగా పరిశీలించుటకు ఖాదియాన్ ప్రయాణించాలని నిర్ణయించుకొంటిరి. తద్వారా ఆయా సంకేతములు పూర్తి అయినచో బైఅత్ చేయవచ్చును. ఈ బృందములో ఎన్నుకోబడిన మొదటి ముగ్గురి పేర్లు ఇట్లు గలవు. షేఖ్ అమీరుద్దీన్ గారు, మియా సాహెబ్ దీన్ గారు, మియా ముహమ్మద్ యార్ గారు. ఈ బృందము కాలి నడకతోనే ఖాదియాన్‌కు సంకల్పించిరి. బటాలా చేరుకోగా అక్కడ మౌల్వీ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ గారి శిశులు అడ్డుపడిరి. వారితో ఖాదియాన్ దారి అడిగిరి. ఖాదియాన్ వెళ్లే ఉద్దేశము వారడిగిరి. ఉద్దేశము తెలుసుకొని ఖాదియాన్ వెళ్లకూడదని నివారించి, నవూజుబిల్లాహ్! మహ్దీగా ప్రకటన చేసిన వ్యక్తి అసత్యుడని వారనిరి. వీరు ఖాదియాన్ చేరుకున్నప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మస్జిద్ ముబారక్‌లో కూర్చొని యుండిరి. సమావేశములో వారు సంభాషించుచుండిరి. వారి ప్రశ్నలకు సమాధానములు ఇచ్చుచు, రచించుచుండిరి కూడ. పరోక్షముగా అంశమును హృదయములో ఎవరో అందించుచున్నట్లు ఒక వైపు రచించుచు, కలము నడుపుచు మరో వైపు సమావేశములో కూర్చున్న వారితో సంభాషించుచుండిరి. కలము ఆగేది కాదు. కనుక ఇది కూడ ఒక సంకేతముగా మారెను.

మూడు రోజుల వరకు వీరు హుజూర్ సమావేశములో పాల్గొనిరి. హుజూర్ వెంట నడకకు కూడ పోయేవారు. లాలియాఁ విద్యావంతులు చెప్పిన సంకేతములను కూడ పరిశీలించిరి. తమ కనులతో తిలకించిరి. తిరుగు ప్రయాణము కంటే ముందు మస్జిద్‌నకు వచ్చి హజ్రత్ నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మహ్దీకి సలాం అందించాలనే ఆదేశము మేరకు సలాం అందించి బైఅత్‌నకు వేడుకొనిరి. ఇంకా కొన్ని రోజులు మా వద్ద వుండగలరని హుజూర్ తెలిపిరి. ఇది విని షేఖ్ గారు తమ పాదములు ముందుకు జరిపి ఇట్లు వెడుకొనిరి. హుజూర్ ఇంత దూరము వలన మా పాదములు వాచిపోయినవి. ఇంత కష్టమును మేము భరించినాము. మేము మిమ్ములను నిజమైన మహ్దీగా గుర్తించినాము. జీవితము నిలకడ లేనిది, కనుక మా బైఅత్ ఆమోదించగలరు. అప్పుడు మస్జిద్ ముబారక్‌లో ప్రత్యక్ష బైఅత్ చేసిరి.

హజ్రత్ ఖాజి అక్బర్ రజియల్లాహు అన్‌హు గారి గురించి అసదుల్లాహ్ ఖురైషీ గారిట్లు వ్రాసిరి. హజ్రత్ ఖాజి రజియల్లాహు అన్‌హు గారు అహ్మదీ కాక ముందు అహ్లెహదీస్‌లో యుండిరి. హజ్రత్ మౌల్వీ బుర్హానుద్దీన్ జిహ్లమీ గారితో అనుబంధముండెను. తమ ప్రాంత ఇమామ్‌గా యుండిరి. ఆ ప్రాంత ప్రజల విద్యా, బోధన పనిలో నిమగ్నమైయుండిరి. ఇంతలోనే సూర్య, చంద్ర గ్రహణ సంకేతము ప్రత్యక్షమైనది. ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం అవతరణ కాలము సమీపించినందును విషయము వారికి ముందే తెలిసియుండెను. సూర్య, చంద్ర గ్రహణ గొప్ప సంకేతము ప్రత్యక్షమైన విషయము వారి శిశువులు, వ్యక్తులలో ప్రస్తావనకు వచ్చెను. సూర్య, చంద్ర గ్రహణ సంకేతము రమజాన్‌లో ప్రత్యక్షమైనది. ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం ప్రత్యక్షమైనందున

వారిని అన్వేషించవలెనని ఖాజీ గారనిరి. ఆ రోజులలో చార్‌కోట్ నివాసులు వస్తు, సామాగ్రి కొనుగోలు కొరకు జిహ్‌లుమ్ వెళ్లేవారు. ఈ కార్యమును ఖాజీ గారు జిహ్‌లుమ్ వెళ్ళే వారికి అప్పగించిరి. అనగా వారు హజ్రత్ మౌల్వీ బుర్హానుద్దీన్ జిహ్లమీ గారితో సమావేశమై సూర్య, చంద్ర గ్రహణము ప్రత్యక్షమైనందున ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం గురించి మార్గదర్శనము చేయగలరని అడిగి రావలెను. కనుక వారు మౌల్వీ గారి వద్దకు వెళ్లిరి. హజ్రత్ మౌల్వీ గారు కొన్ని పుస్తకములు ఒక ఉత్తరము హజ్రత్ ఖాజీ గారికి పంపిరి. ఉత్తరము, పుస్తకములు అందకముందే వారొక సత్యస్వప్నము చూచిరి. ఎవరో ఒకరు వారికి మూడు పుస్తకములు చదువుటకు ఇచ్చిరి. వాటిలో మొదటి పుస్తకము చదువుటకు తెరవగా అందులో అసభ్యత నిండియుండెను. అందులో నుండి దుర్వాసన వచ్చు చుండెను. కనుక వారు ఆ పుస్తకమును పారవేసిరి. తర్వాతి రెండు పుస్తకములు తెరవగా వాటి నుండి కాంతి కిరణాలు వెలువడుచుండెను. హజ్రత్ మౌల్వీ బుర్హానుద్దీన్ జిహ్లమీ గారు పంపిన పుస్తకములు అందగా వారి సత్యస్వప్నము ఇట్లు పూర్తి అయ్యెను. హజ్రత్ మౌల్వీ గారు పంపిన పుస్తకములలో ఒక పుస్తకము హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటనల ఖండనలతో కూడినదై యుండెను. మొదట వారు దానినే చదవడం ప్రారంభించిరి. అందులో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గురించి బాధాతప్త పదములను చూచి, దానిని చదవడం వదిలి, పార వేసిరి. ఇతర రెండు పుస్తకములు. ఉత్తరము చదివి వాటిని తమ సత్యస్వప్నము ప్రకారము పొందిరి. కనుక మరింత పరిశోధించుటకు సిద్ధమైరి. మరింత పరిశోధన కొరకు ముగ్గురు సభ్యులను ఖాదియాన్ పంపిరి. ఆ ముగ్గురు సభ్యులు ఖాదియాన్ వచ్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హస్తముపై బైఅత్ చేయు అనుగ్రహము పొందిరి. ఈ బృందము కూడ ఖాదియాన్ చేరుకోగా మౌల్వీ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ వారిని నివారించెను. వీరు ముగ్గురు తిరిగి పోయే బదులు ఖాదియాన్ చేరుకొనిరి. అక్కడికి చేరుకొని అల్లాహ్ కృపానుసారము బైఅత్ చేసిరి. అనంతరం ఖాజీ గారు మొదట ఉత్తరము ద్వారా బైఅత్ చేసి, అనంతరం ఖాదియాన్ చేరుకొని ప్రత్యక్షముగా బైఅత్ చేయు అదృష్టము పొందిరి.

అనంతరం హజ్రత్ మౌలానా అబుల్ అతా జాలంధరి గారి తాత ఖాజీ మౌలా బఖ్ష్ గారు నవా తహ్‌సీల్ జిల్లా జాలంధర్‌లో ప్రముఖ అహ్లె మదీస్ ఉపన్యాసకులుగా యుండిరి. సూర్య, చంద్ర గ్రహణ సంకేతము ప్రత్యక్షమైనప్పుడు వారొక ఖుత్బాలో ఇట్లు స్పష్టముగా తెలిపిరి. పవిత్ర రమజాన్ నెలలో 13, 28వ తేదీలలో చంద్ర గ్రహణము, సూర్య గ్రహణము సంభవించినవి. ఇది ఇమామ్ మహ్దీ అవతరణ సంకేతములలో ఒకటి. కనుక ఇమామ్ మహ్దీ ఎప్పుడు, ఎక్కడి నుండి ప్రత్యక్షమగునో మనము నిరీక్షించవలెను. ఈ ఖుత్బా ఎంతో ప్రభావము చూపెను. హజ్రత్ మౌలానా అబుల్ అతా జాలంధరి గారి తాత ఖాజీ మౌలా బఖ్ష్ గారు స్వయముగా స్వీకరించే అవకాశము పొందలేదు. కాని వారి కుమారుడు అనగా హజ్రత్ మౌలానా అబుల్ అతా జాలంధరి గారి తండ్రి మియా ఇమాముద్దీన్ గారికి ప్రకటనకర్త విషయము తెలియగా కొంత మేరకు చదివి, గ్రహించిన తర్వాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను బలపరచి బైఅత్ చేయు అనుగ్రహము పొందిరి.

సయ్యద్ నజీర్ హుసేన్ షాహ్ గారిట్లు తెలిపిరి. సూర్య, చంద్ర గ్రహణము సంభవించినప్పుడు నేను నా ఇంట్లోనే యుంటిని. ఇది హజ్రత్ మిర్జా గారి సత్యమునకు నిదర్శనమని మా తండ్రి గారనిరి. ఈ విషయము నన్ను ప్రభావితము చేసినందున నాకు బైఅత్ చేయు అనుగ్రహము కలిగినది.

సయ్యద్ జైనుల్ అబిదీన్ వలియుల్లాహ్ షాహ్ గారు ఇట్లనిరి. ముస్లిములు నాశనమైనారను విషయము అందరి నోట వినబడేది. ఇది సదమూడవ శతాబ్ది చివరి కాలము. కనుక ఇమామ్ మహ్దీ అవతరించే కాలమిది.

వారి తర్వాత హ౹జ్రత్ ఈసా అలైహిస్సలాం అవతరింతురు. ఆ సమయము సమీపించుచున్నది, సూర్య, చంద్ర గ్రహణము కూడ హ౹జ్రత్ మహ్దీ కాలమునకు ప్రత్యేకమైనది. అది సంభవించినది. హ౹జ్రత్ తల్లి గారు ఈ మహ్దీ, ఈసా అవతరణను ఎంతో ఆసక్తిగా ప్రస్తావించేవారు. ఈ విధముగా మొత్తం కుటుంబమునకు అహ్మదియ్యత్ స్వీకరించే అనుగ్రహము అల్లాహ్ ప్రసాదించెను.

హ౹జ్రత్ మిర్జా అయ్యూబ్ బేగ్ గారిట్లనేవారు. రమజాన్ నెలలో సూర్య, చంద్ర గ్రహణము సంభవించే భవిష్యవాణి దారె ఖుత్నీ మొ॥ హదీసులలో మహ్దీ సంకేతములలో ప్రస్తావించబడినది. క్రీ.శ. 1894లో రమజాన్ నెలలో మొదట చంద్ర గ్రహణము సంభవించినది. అదే రమజాన్‌లో సూర్య గ్రహణము సంభవించే రోజులు సమీపించినవి. హ౹జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో కలిసి సూర్య గ్రహణ సంకేతమును తిలకించుటకు సోదరులిద్దరు కలిసి లాహోర్ నుండి రాత్రి 11.00 గం॥లకు బటాలా చేరుకొనిరి. మరుసటి రోజు ఉదయాన్నే సూర్య గ్రహణ సంభవించవలసి యుండెను. యువకులకు ఎంత ఆసక్తి యుండెను చూడగలరు. తీవ్ర గాలి వీచుచుండెను, మేఘాలు కమ్ముకొనెను. మెరుపులు పడుచుండెను. గాలి వ్యతిరేక దిశలో వీచుచున్నందున కనులలో దుమ్ము పడుచుండెను. బటాలా నుండి ఖాదియాన్‌కు కాలి నడకన పోవుచుండిరి. పాదములు కదులుట కష్టమైనది. మెరుపు మెరిచినప్పుడే దారి కనిపించేది. ఏది ఏమైనప్పటికి రాత్రికి రాత్రి ఖాదియాన్ చేరుకోవాలని అందరు నిర్ణయించిరి. అహ్మదీయులైరి. కాని హ౹జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో కలిసి సూర్య గ్రహణ నమాజ్ చదవాలని ఆశించిరి. ముగ్గురు కలిసి దారిలో నిలిచి ఎంతో దుఃఖముతో ఇట్లు దుఆ చేసిరి. భూమ్యాకాశముల అధినేత అయిన ఓ అల్లాహ్! మేము నీ బలహీన దాసులము. నీ మసీహ్‌ను దర్శించుటకు వెళ్ళుచున్నాము. మేము నడుచుకుంటూ ప్రయాణము చేయుచున్నాము. చలి పెడుతుంది. మమ్ములను కరుణించి దారిని సులభతరం చేయుము. వ్యతిరేకముగా వీచుచున్న ఈ గాలిని నివారించుము. దుఆలోని తుది పదము ముగియకముందే గాలి దిశ మార్చుకొనెను. గాలి ముందటి నుండి వీచే బదులు వెనుక నుండి వీచడం మొదలైనది. వారి ప్రయాణము సులభమైనది.

మౌల్వీ గులాం రసూల్ గారిట్లనిరి. క్రీ.శ.1894లో సూర్య, చంద్ర గ్రహణము సంభవించినప్పుడు నేను లాహోర్‌లో మౌల్వీ అబ్దుల్ మన్నాన్ గారితో తిర్మిజీ షరీఫ్ చదువుచుంటిని. విద్యావంతుల ఆందోళన, చింతన చూచి నా హృదయము ప్రభావితమయ్యెను. విద్యావంతులు ప్రజలను మభ్యపెట్టుచున్నారు. నేను హ౹జ్రత్ అఖ్దస్ సత్యము గురించి పూర్తి నమ్మకముతో యుంటిని. కాని హదీస్ విద్యను పూర్తి చేసుకొనుటకు అమృత్సర్ వెళ్లియుంటిని. అక్కడ రెండు మూడు సంవత్సరములు యుండి హదీస్ విద్య పూర్తి చేసుకొని దారుల్ అమాన్ వచ్చి హ౹జ్రత్ అఖ్దస్ బైఅత్ చేసినాను.

హ౹జ్రత్ భాయి అబ్దుర్రహ్మాన్ ఖాదియానీ ఇట్లు తెలిపిరి. క్రీ.శ.1894 రమజాన్ నెలలో మహ్దీ ఆఖిరుజ్జమాన్ అవతరణ గురించి ప్రఖ్యాత సంకేతము సూర్య, చంద్ర గ్రహణము పూర్తి అయినది. ఆ దృశ్యము నేటికి నా కనుల ముందు గలదు. మా ప్రధానోపాధ్యాయులు మాస్టర్ మౌల్వీ జమాలుద్దీన్ గారు ఈ సంకేతము పూర్తి అయినప్పుడు పాఠశాల గదిలో మొత్తం తరగతి ముందట ప్రసంగించిన ఆ పదములు నా చెవులలో మ్రోగుచున్నవి. మహ్దీని తప్పక అన్వేషించవలెను. వారు తప్పక ఒక గుహలో అవతరించి యుండవచ్చు.

నాకు ఆలోచన కలిగిన రెండవ విషయము ఏమనగా ఈ సంఘటన మానవ ప్రయత్న ఫలితము కాదు. మానవ వశములో లేని ఆకాశమునకు చెందినది. మూడవ విషయము ఏమనగా మహ్దీ ఆఖిరుజ్జమాన్

అవిశ్వాసమును దూరము చేయవలసి యుండెను. ముస్లిం సైన్యమును సిద్ధము చేసి అవిశ్వాసులను ఖడ్గముతో అంతము చేయవలసి యుండెను. ముస్లిముల విజయముల ఆలోచన. నాలుగవ విషయము ఏమనగా దుఆ, దాని వాస్తవికత, దేవుడు దాసుల యాచనను వినుట, ఆమోదించుట. ఎందుకనగా ఈ సమాజ సజ్జనులు మహ్దీ ఆఖిరుజ్జమాన్ కొరకు దుఆలే చేసినారు. తుదకు అవి ఆమోదించబడినవి. ఐదవ విషయము ఏమనగా ఈ విషయములు ఇస్లాం సత్యమునకు స్పష్టమైన, గట్టి నిదర్శనములు. ఇస్లాం మతమే అల్లాహ్‌కు ప్రియమైనది, అల్లాహ్ వరకు చేర్చును.

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక అనుచరదు హ్రజత్ షేఖ్ నసీరుద్దీన్ గారు క్రీ.శ.1858లో సికందర్ పూర్, జిల్లా జాలంధర్‌లో జన్మించిరి. ఒక స్వప్నము వలన హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేయు అనుగ్రహము పొందిరి. అహ్లె హదీస్ పక్షమునకు చెందియుండిరి. కాని మనశ్శాంతి లేకుండెను. వారు ఎంతో బాధ, దుఃఖముతో ఓ అల్లాహ్ నీవే దయామయుడవు, కరుణించుము, నాకు దారి చూపుమని దుఆ చేయడం మొదలు పెట్టిరి. అల్లాహ్ కరుణించెను. వారు స్వప్నములో ఇట్లు చేసిరి. ఒక పెద్ద ఆపద వారిపై దాడి చేయుచుండెను. కాని తుపాకీతో దానిని కాల్చిరి. అది పొగ వలె మాయమయ్యెను. అనంతరం వారొక ఎత్తైన ప్రదేశములోని ఒక మస్జిద్‌లో నమాజ్‌లో నిమగ్నమైరి. ఈ స్వప్నమును వారొక మౌల్వీ గారితో ప్రస్తావించిరి. మీరు మీ షైతాన్‌ను జయించి, ఒక పవిత్ర జమాఅత్‌లో ప్రవేశింతురని వారు తెలిపిరి. ఇదే క్రమంలో వారు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గురించి వినిరి. ఖాదియాన్ చేరుకొని తమ స్వప్న పరిస్థితిని చూచి వెంటనే హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హస్తమున బైఅత్ చేసిరి. ఈ విధముగా సూర్య, చంద్ర గ్రహణ భవిష్యవాణి, మౌల్వీల విషయములు వారి మార్గదర్శనమునకు కారణమయ్యెను.

అల్లాహ్ ఈ ప్రపంచమునకు, నేటి మౌల్వీలకు కూడ జ్ఞానము ప్రసాదించుగాక! వర్తమాన ఇమామ్‌ను వ్యతిరేకించే బదులు వారిని విశ్వసించే అనుగ్రహము కలిగించుగాక!

11 మార్చి 2015 తేదీన ఒక దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన చి॥ అహ్మద్ యహ్యా బాజ్వా తండ్రి నయీమ్ అహ్మద్ బాజ్వా ఆఫ్ జర్మని సద్గుణములను హుజూర్ ప్రస్తావించిరి. స్వర్గీయ చి॥ జామిఅ అహ్మదియ్య జర్మనీలో విద్యాభ్యాసం చేయుచుండెను. అల్లాహ్ వారిని క్షమించుగాక! (ఆమీన్)

✡ ✡ ✡

*Summarised by: Majlis Ansarullah Bharat*

*Translated By Hafiz Syed Rasool Niyaz For Telugu Desk*

*From: Nazarath Nashr-O-Isha'ath, Qadian, Distt:Gurdaspur, Pin:143516, Punjab*